# 12

# బబులోను: పాతాళమునకు త్రొక్కబడుట

## (యెషయా 14:1-23)

బబులోనును గురించిన ప్రవచనం 14:1-23 వరకు కొనసాగుచున్నది. ఈ భాగంలో యూదాకు ఒక వాగ్దానం, బబులోనుపై నిందవేయడం గమనార్హం.

**ఆయన ప్రజల మీద ప్రభువు యొక్క జాలి కరుణ (14:1, 2)**

బబులోనుకు వ్యతిరేకంగా యివ్వబడిన సందేశం మధ్యలో యూదాకు ఒక మంచి నిశ్చయతను నిర్దేశించడం, ఒక వాస్తవ సత్యాన్ని వెల్లడించుచున్నది అదేమనగా దుష్టుల దుష్టత్వాన్ని బట్టి వారికి శిక్ష మరియు నమ్మకమైన వారికి విడుదల వుంటుంది అని.

> ఏలయనగా యెహోవా యాకోబునందు జాలిపడును ఇంకను ఇశ్రాయేలును ఏర్పరచుకొనును వారిని స్వదేశములో నివసింపజేయును పరదేశులు వారిని కలసికొందురు. వారు యాకోబు కుటుంబమును హత్తుకొనియుందురు జనములు వారిని తీసికొనివచ్చి వారి స్వదేశమున వారిని ప్రవేశపెట్టుదురు ఇశ్రాయేలు వంశస్థులు యెహోవా దేశములో వారిని దాసులనుగాను పనికత్తెలనుగాను స్వాధీనపరచు కొందురు వారు తమ్మును చెరలో పెట్టినవారిని చెరలో పెట్టి తమ్మును బాధించినవారిని ఏలుదురు.

1వ వచనములోని మూడు మాటలు దేవుని ప్రజలకు నిశ్చయతను వ్యక్తపరుస్తున్నాయి: "జాలిపడుట," "ఏర్పరచుకొనుట" మరియు "స్థిరపరుచుట" అనునవి. ఇక్కడ "జాలిపడుట" అనునది దేవుని ప్రజలు ఒకరిపట్ల ఒకరు కలిగియుండవలసిన ఒక ముఖ్యమైన మానవతా లక్షణంగా సూచిస్తుంది. పాత నిబంధనలో దేవుని ఉద్దేశించి తరుచుగా వాడబడినది. తన ప్రజలతో దేవునికున్న సన్నిహిత అనుబంధాన్ని ఈ మాట వ్యక్తం చేస్తుంది (కీర్తనలు 103:13). ఇది "కృపకు" తార్కాణంగావున్నది (మీకా 7:18, 19). యెషయా ప్రవచన మంతటిలో గమనించినట్లయితే ఒక సందర్భంలో మాత్రం దేవుని కరుణకు, కరుణవుందంటు కరుణ లేదంటూ కూడా ద్వంద్వ విధానంలో వాడబడింది.[1] "ఏర్పరచుకొనుట" అనే మాటకు వేదాంతపరమైన విధానంలో ప్రత్యేకంగా అనువదించబడినది. ఇశ్రాయేలీయులు యోర్దాను నది దాటకుముందు, వారంతా దేవుడు ఏర్పాటు చేసుకున్న ప్రజలని మోషేవారికి గుర్తుచేశాడు:

> నీవు నీ దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠిత జనము, నీ దేవుడైన యెహోవా భూమిమీదనున్న సమస్త జనములకంటె నిన్ను ఎక్కువగా ఎంచి, నిన్ను తనకు స్వకీయజనముగా ఏర్పరచుకొనెను. మీరు సర్వజనముల కంటె విస్తారజనమని యెహోవా మిమ్మును ప్రేమించి మిమ్మును ఏర్పరచుకొనలేదు. సమస్త జనములకంటె మీరు లెక్కకు తక్కువేగదా. అయితే యెహోవా మిమ్మును ప్రేమించువాడు గనుకను, తాను మీ తండ్రులకు చేసిన ప్రమాణమును నెరవేర్చువాడు గనుకను, యెహోవా బాహుబలముచేత మిమ్మును రప్పించి దాసుల గృహములో నుండియు ఐగుప్తురాజైన ఫరో చేతిలోనుండియు మిమ్మును విడిపించెను.

(ద్వితీయోపదేశకాండము 7:6-8).

ఇశ్రాయేలు ఒక పరిశుద్ధ జనంగా ప్రభువుకు సేవ చేయడానికి ఏర్పరచబడిందని అది లోకమంతటికి సాక్ష్యార్థంగావుండాలని నిర్ణయించబడింది (ద్వితీయోపదేశకాండము 4:6) దేవుడు ఏర్పరచుకొనిన వారు ఒక వేళ ఆయన చిత్తాన్నుండి వైదొలిగినచో ఆయన వారిని తప్పక త్రోసి వేయడం కూడా జరుగుతుంది (1 సమూయేలు 2:27-30).

2వ వచనంలో కోరబడిన రీతిగా ఇశ్రాయేలు ఆయా దేశాలను తన సొత్తుగా పొందడం చరిత్రలో ముందెన్నడు కనీ వినలేదు. ఈ రోజు సంఘాల్లో అది మెస్సీయకు సంబంధించిన ప్రవచన నెరవేర్పుగా జరగడం చూడగలం. హోమర్ హైలీ యిలా అన్నాడు, "యూదులు తిరిగి రావడం అన్య జనుల్ని బానిసత్వానికి గురిచేయలేదు. వారు కేవలం దేవుని ఆత్మ ద్వారా సత్యముద్వారా మాత్రమే ఫరాయివాళ్ళను జయించడం జరిగింది, అది ఒక ప్రవచన నెరవేర్పుకు తార్కాణంగాయున్నది. 'మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి' [2 కొరింథీయులకు 10:5]."[2] ఇది దేవుని కృపా సమాజంలో ఒక వ్యక్తి తన జీవితం మార్చు కోవడం ద్వారా ప్రవేశించినట్లుంటుంది.[3]

"స్థిరపడుట" అనే మాటను "విశ్రాంతి తీసికొనుటకు ఆస్కారమగుట" అని 3వ వచనంలో తర్జుమా చేయబడింది. యిది మూడవ వచనంలో కనబడుచున్నది. జె. అలెక్ మోటైర్ గారు ఈ విషయంలో తన ఉద్దేశాన్ని ఏమంటున్నాడంటే, "ఒక గృహములో సుఖశాంతులతో క్షేమంగావుండడం గురించిన ఆచారానికి సంబంధించిందని చెబుతున్నాడు (ద్వితీయోపదేశకాండము 12:10; 2 సమూయేలు 7:1)."[4] దేవుడు యిదే వాగ్దానాన్ని హోషేయ ద్వారా తెల్పియున్నాడు (హోషేయ 11:11).

ఇక్కడ చెప్పబడిన అంశాన్ని కూడ 40వ అధ్యాయంనుండి 66వ అధ్యాయం వరకు అందించబడిన వాగ్దానాలకు సంబంధించినవాటి ముందు నిదర్శనాలు.

## బబులోనుపై ప్రభువు యొక్క అపహాస్యం (14:3-23)

యూదాకు లభించనున్న అదృష్టములను గూర్చి పరిచయ వచనం పలుకబడిన తర్వాత మిగతా భాగమంతా బబులోనుపై వేయబడుచున్న నిందకు సంబంధించిన పద్యరూపక[5] మని చెప్పవచ్చును. క్రీ.పూ. ఎనిమిదవ శతాబ్దపు చివరికల్లా బబులోను వారు వారిశక్తి సామర్థ్యాలను తిరిగి పొందుకోవడం జరిగింది, అయినప్పటికి యెరూషలేమును పట్టుకొని దానిలోని కాపురస్తులను చెరకు కొనిపోవడానికి వంద సంవత్సరాలకంటె ఎక్కువ కాలం పట్టింది మరియు అది క్రీ.శ. 587(6)లో జరిగింది.

> నీ బాధను నీ ప్రయాసమును నీచేత చేయింపబడిన కఠినదాస్యమును కొట్టివేసి యెహోవా నిన్ను విశ్రమింపజేయు దినమున నీవు బబులోను రాజును గూర్చి అపహాస్యపు గీతము ఎత్తి యిలాగున పాడుదువు,
> బాధించినవారు ఎట్లు నశించిపోయిరి?
> రేగుచుండిన పట్టణము ఎట్లు నాశనమాయెను?
> దుష్టుల దుడ్డుకఱ్ఱను

మానని హత్యచేత జనములను క్రూరముగా కొట్టిన ఏలికల రాజదండమును
యెహోవా విరుగగొట్టియున్నాడు.
వారు ఆగ్రహపడి మానని బలాత్కారముచేత జనములను లోపరచిరి.
భూలోకమంతయు నిమ్మళించి విశ్రమించుచున్నది
జనములు పాడసాగుదురు.
నీవు పండుకొనినప్పటినుండి నరుకువాడెవడును మా మీదికి రాలేదని
నిన్ను గూర్చి తమాలవృక్షములు
లెబానోను దేవదారువృక్షములు హర్షించును.

యెషయా యిలా అన్నాడు "నీవు బబులోను రాజును గూర్చి అపహాస్యపు గీతము ఎత్తి యిలాగున పాడుదువు" (వచనం 4). Motyer గారు "అపహాస్యం" అనే మాటకు అనువాదం సరిగ్గా జరగలేదని మరియు అర్థం అలా రావడం లేదంటాడు. "నీవు రాజును గురించిన అంతరంగ సత్యాన్ని వెలుగులోకి తీసుకుని వస్తావు"[6] అని తర్జుమా మేలుకరంగా ఉంటుంది. దీన్ని సరిగ్గా అనువదించినప్పుడు "సామెతలు" (సామెతలు 1:1; 10:1) లేక "ఉపమానం" (కీర్తనలు 78:2; యెహెజ్కేలు 24:3) అన్నారు. H. C. Leupold యిలా సలహాయిస్తున్నాడు, "దేవునికి ఆయన ప్రజలకు శత్రువులైనవారికి చిహ్నంగా 'బబులోను రాజు' పేరు ఉంది."[7]

తరువాతి వచనాలు (4బి-6వచనాలు) దేవుని ప్రజలను ఆయా దేశాలను ఎంతో ద్వేషపూరితంగా అణచి వేసే వారి గురించి వివరిస్తున్నాయి. ఇది బబులోను మరియు అష్షూరు రాజులను సూచిస్తున్నాయి. వారి వారి చరిత్రలు మరియు భూగర్భ పరిశోధన త్రవ్వకాలు ఈ వివరణల వాస్తవాలను స్పష్టం చేస్తున్నాయి. ఈ రోజున బ్రిటిష్ మ్యూజియంలో ఆనాటి అష్షూరు, బబులోనుకు సంబంధించిన అవశేషాలు ప్రదర్శనకోసం భద్రపరచబడి యున్నాయి. ప్రదర్శనార్థమై వుంచబడిన అవశేషాలు, శిలా ఫలకాలు, బీద దేశాలపట్ల అష్షూరు, బబులోనువారు బలహీన రాజ్యాలపట్ల ఎంత కఠినంగా ప్రవర్తించారో, వారితో యుద్ధాలు చేశారో అర్థమవుతుంది.

"విశ్రాంతి" అనే వాగ్దానం, అణచివేతకు గురైన దేశాల్లో "చెప్పశక్యముగాని ఆనందం ఆ దేశీయులు కేరింతలు కొట్టడానికి" ఆస్కారమైంది (7 వచనం; చూడు 1 వచనం). ఈ భావం యెషయా గ్రంథంలో మాత్రమే కనబడుతుంది.[8] శత్రువులు ఓడిపోవడం చూచి వైభవమైన లెబానోను దేవదారు వృక్షాలు సైతం ఆనందంలో కేరింతలు కొట్టడం చిత్రీకరించవచ్చు (9 వచనం).

నీవు ప్రవేశించుచుండగానే నిన్ను ఎదుర్కొనుటకై
క్రింద పాతాళము నీ విషయమై కలవరపడుచున్నది.
అది నిన్ను చూచి ప్రేతలను రేపు చున్నది
భూమిలో పుట్టిన సమస్త శూరులను జనముల రాజుల నందరిని
వారి వారి సింహాసనములమీదనుండి లేపుచున్నది
వారందరు నిన్ను చూచి-నీవును మావలె బలహీనుడ వైతివా?
నీవును మాబోటివాడవైతివా? అందురు.
నీ మాహాత్మ్యమును నీ స్వరమండలముల స్వరమును పాతాళమున పడవేయబడెను.
నీ క్రింద పురుగులు వ్యాపించును
కీటకములు నిన్ను కప్పును.

తేజోనక్షత్రమా, వేకువచుక్కా,
నీవెట్లు ఆకాశమునుండి పడితివి?
జనములను పడగొట్టిన నీవు నేలమట్టమువరకు ఎట్లు నరకబడితివి?

"పాతాళము" (9 వచనం) అంటె బాహ్యంగా మనకు కనబడే రాజుల సమాధులు కాదు, గాని మరణించిన వారు వుండె కనిపించని లోకం. Motyer గారు చెప్పినట్లుగా, "ఇక్కడ పాతాళమునకు ప్రవేశించుటను పద్యరూపంగా, వూహాత్మకంగా చెప్పబడింది. పాతాళమును అనగా ప్రేతల ఆత్మలున్నా స్థానాన్ని దర్శించినట్లని అర్థం. అక్కడ ఒకర్నొకరు గుర్తించుకోవడం కలిసియుండడం గమనించవచ్చు."[9]

ఈ పద్యానికున్న అంశాన్ని 10వ వచనంలో ఆరంభమైనట్లు చూస్తాం, గతంలో గొప్ప రాజులకున్న వైభవం మరలిపోవడం గమనిస్తాం. శక్తివంతంగా మారవలిసిన అతడు "మనవలె బలహీనుడైనాడు" అంటూ ఈ వచనం చెబుతుంది. గతములో ఈ రాజుకున్న మహాత్మ్యమును అతడనుభవించిన వైభవం మంట గలిసి పోయింది, యిప్పుడు అతని క్రింద పురుగులు వ్యాపించాయి కీటకములు కప్పి వేశాయి (11 వచనం). తేజో నక్షత్రముగా "వేకువచుక్కగా" వున్నవాడు పడిపోయి "నేలమట్టమువరకు నరకబడితివి" (12 వచనం).

- నేను ఆకాశమున కెక్కిపోయెదను
దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును
ఉత్తర దిక్కుననున్న సభాపర్వతముమీద కూర్చుందును
మేఘమండలముమీది కెక్కుదును
మహోన్నతునితో నన్ను సమానునిగా చేసికొందును అని
నీవు మనస్సులో అనుకొంటివిగదా?
నీవు పాతాళమునకు నరకములో ఒక మూలకు త్రోయబడితివే.
నిన్ను చూచువారు నిన్ను నిదానించి చూచుచు ఇట్లు తలపోయుదురు
- భూమిని కంపింపజేసి రాజ్యములను వణకించినవాడు ఇతడేనా?
లోకమును అడవిగాచేసి దాని పట్టణములను పాడు చేసినవాడు ఇతడేనా?
తాను చెరపట్టినవారిని తమ నివాసస్థలమునకు పో నియ్యనివాడు ఇతడేనా?
జనముల రాజులందరు ఘనత వహించినవారై తమ తమ నగరులయందు
నిద్రించుచున్నారు.
నీవు సమాధి పొందక పారవేయబడిన కొమ్మవలెనున్నావు.
ఖడ్గముచేత పొడువబడి చచ్చినవారి శవములతో కప్ప బడినవాడవైతివి
త్రొక్కబడిన పీనుగువలెనైతివి
బిలముయొక్క రాళ్లయొద్దకు దిగుచున్న వానివలె నున్నావు
నీవు నీ దేశమును పాడుచేసి నీ ప్రజలను హతమార్చితివి
నీవు సమాధిలో వారితో కూడా కలిసియుండవు
దుష్టుల సంతానము ఎన్నడును జ్ఞాపకమునకు తేబడదు.
వారు పెరిగి భూమిని స్వతంత్రించుకొని పట్టణములతో లోకమును నింపకుండునట్లు
తమ పితరుల దోషమునుబట్టి అతని కుమారులను వధిం చుటకు దొడ్డి సిద్ధపరచుడి.
సైన్యములకధిపతియగు యెహోవా వాక్కు ఇదే
- నేను వారిమీదికి లేచి బబులోనునుండి నామమును శేషమును కుమారుని మనుమని
కొట్టి వేసెదనని యెహోవా సెలవిచ్చుచున్నాడు.

బబులోను యొక్క యితర రాజుల వలె ఈ రాజు తన శక్తి సామర్థ్యాల గురించి అతిశయించాడు "మహోన్నతునితో" తనను సమానునిగా చేసికొంటానన్నాడు (13, 14 వచనాలు). దేవునికి చెందవలసిన ఆధిక్యాన్ని తనదిగా చేసుకోడానికి ప్రయత్నించాడు. ఈ వచనం గురించి యింకా లోతుగా అర్థం చేసుకోవాలంటే దానియేలు వివరించిన నెబుకద్నెజరు, బెల్షస్సరు రాజులను గురించి తెలుసుకుంటేచాలు (దానియేలు 2–5). ఎలాగైతేనేం యెషయా చెప్పిన రీతిగా, "నీవు పాతాళమునకు నరకములో ఒక మూలకు త్రోయబడితివే" (15 వచనం). దీన్ని చూచిన వారు అతడు గతంలోవున్న మహాత్మ్యమునుండి పడిపోయాడే అంటూ విస్తుపోతుంటారు (16, 17 వచనాలు). అతడు "నీవు సమాధి పొందక పారవేయబడిన కొమ్మవలెనున్నావు. ఖడ్గముచేత పొడువబడి చచ్చినవారి శవములతో కప్పబడినవాడవైతివి" (18, 19 వచనాలు).

పరిస్థితులు యిలా తలక్రిందులు కావడం కేవలం రాజు యొక్క విగ్రవీగుడు స్వభావం వల్లనే (13, 14 వచనాలు). తన దేశం మీదికి నాశనం తెచ్చుకున్నవాడు వీడే సుమా (20 వచనం), మరియు అతని పాపమే (21 వచనం) దేవుడు ఈ గర్విష్ఠి దేశం మీదికి తెస్తానని ఉద్దేశించాడు (22 వచనం). బబులోనును "నాశనమను" చీపురు కట్టతో తుడిచివేస్తానంటున్నాడు (23 వచనం). కాబట్టి యిదంతా బబులోను యొక్క సర్వనాశనం గురించి చెప్పబడిందే, అనుభవించాల్సిన విపత్తు గురించి చెప్పబడిందే. దేవుడు దానిని "తుంబోడికి స్వాధీనముగా నీటి మడుగులుగా చేస్తానంటున్నాడు" అది మనుష్యులు జీవించే వారి నివాసంగా వుండనే వుండదు.

---

సూచనలు

[1]చూడు 27:11; 30:18; 49:10, 13, 15; 54:7, 8, 10; 55:7; 60:10; 63:7, 15. [2]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 137. [3]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 142. [4]Ibid., 141. [5]ఈ నిజమైన అద్భుతమైన గీతాన్ని ఉన్నది ఉన్నలాగే ఏ తర్జుమాదార్లవలన కాలేదు. ఇది ఒక యజమానుని చేతిపని. పరిచితమైన బైబిల్ రచయితలలో యెషయా తప్ప మరెవరూ దీనిని రచించలేరు (Ibid., 143). [6]Ibid., 142. [7]H. C. Leupold, *Exposition of Isaiah,* vol. 1 (Grand Rapids, Mich.: Baker Book House, 1968), 255. [8]44:23; 49:13 కూడ చూడు. [9]Motyer, 143.

---

## వాక్య భాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ శక్తిమంతులు పడిపోయిన వేళ ❖❖❖
### (14:1–23)

చరిత్ర మరియు దేవుని వాక్యం దాన్ని ఋజువు పరుస్తున్నాయి "నీతి జనములు ఘనత కెక్కుటకు కారణము పాపము ప్రజలకు అవమానము తెచ్చును" (సామెతలు 14:34). ఏ దేశమైనా సరే అది చిన్నదైనా పెద్దదైనా దేవుని శక్తిముందు నిత్యంగా నిలువలేదు. ఆయన

ఏర్పరచుకునే సమాయానికి ప్రజలంతా తీర్పుకు గురవుతారు.విశ్వవిఖ్యాతిగాంచిన గొప్ప గొప్ప సామ్రాజ్యాలు సైతం దేవుని ఉగ్రతకు గురి కావడం చూస్తుంటె ఎంతో భయంకరంగా భూమి సైతం కంపించినట్లుగా వుంటుంది. దీనినుండి ప్రతి ఒక్కరు గొప్ప పాఠం నేర్చుకోన వలసిందే.

బబులోనుపైకి తానే దండెత్తుతున్నానంటు దేవుడు ప్రవచనాత్మకంగా తెల్పుచున్నాడు. "సైన్యములకధిపతియగు యెహోవా వాక్కు ఇదే – నేను వారిమీదికి లేచి బబులోనునుండి నామమును శేషమును కుమారుని మనుమని కొట్టి వేసెదనని యెహోవా సెలవిచ్చుచున్నాడు" (యెషయా 14:22). తర్వాత ఈ ప్రవచనం నెరవేరింది. అది చూచి ప్రపంచం ఆశ్చర్యంతో నిండిపోయింది.

బబులోను పతనంనుండి మనమేం నేర్చుకుంటున్నాము?

*మొట్టమొదటిగా, మనం నేర్చుకునేది దేవుని వాక్యం సత్యమని.* అది ఆ విధమైనది అంటూ దేవుడు నిశ్చయంగా తెల్పుచున్నాడు – ఆయన ఆదేశించగా అది సంభవించింది. బబులోను ఉన్న మంటిదిబ్బ చవటి నేలగా ఉంది, అది "నీటి మడుగులాగున" (23 వచనం) అయింది. ఎవరైన ఈ ప్రవచన నెరవేర్పుకు రుజువులు కావాలనుకుంటే వారు బబులోను ఉన్నచోటుకు వెళ్ళి పరిశీలించవచ్చును.

*బబులోను పతనమును మనము చూచినట్టయితే, గర్వము మనలను రక్షింపనేరదని మనం నిశ్చయముగా తెలుసుకొందుము.* బబులోను కీర్తి అనేక దేశాలకంటే అధికంగా వ్యాపించింది. అది ప్రపంచ స్థాయికి ఎదిగింది. ప్రపంచ దేశాలకు పైగా నిలిచియున్నది, అధికారమును చెలాయించుతూ, యుద్ధాయుధములను కలిగియున్నది. తనకు కలిగిన అధికారం, ఔనత్య స్థితినిబట్టి అది గర్వించినది. దాని రాజు యిలా అన్నాడు, "... మహోన్నతునితో నన్ను సమానునిగా చేసికొందును" (13, 14 వచనాలు).

సత్యవంతుడైన దేవుడు కూడ సమీపించలేనంత దూరంగ ఉన్నట్టు బబులోను అనుకొన్నది. దానికి భిన్నంగా, బబులోనుతో కఠినంగా వ్యవహరిస్తానని దేవుడు అంటున్నాడు. బబులోను అవశేషాల మధ్య వెళ్ళుతున్నవారు ఆ దేశపు రాజును గురించి యిలా ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తారు: "భూమిని కంపింపజేసి రాజ్యములను వణకించినవాడు ఇతడేనా? లోకమును అడవిగాచేసి దాని పట్టణములను పాడుచేసినవాడు ఇతడేనా? తాను చెరపట్టినవారిని తమ నివాసస్థలమునకు పోనియ్యనివాడు ఇతడేనా?" (16, 17 వచనాలు).

బబులోను శిథిలాలు ఎవరైన వినుటకు యిష్టపడినచో వారితో నిశ్శబ్దంగా మాట్లాడ్డానికి సిద్ధంగా ఉన్నది, "గర్వము ఒక గాలి కళ వంటిది. అది శాశ్వతమైన నాశనానికి తార్కాణము. ఎవరైతే దేవుని దృష్టిలో వారి హృదయాన్ని దీనత్వముతో ఉంచుకుంటారో వారు మాత్రమే జీవిస్తారు."

*మరియు బబులోను తీర్పు గమనించినట్లైతే, అది ఒక గొప్ప జనాంగమే గాని లేదా ఒక దేశమే గాని నిజమైన దేవునికి తప్పకా లెక్క అప్పగించవలసినదే అని మనకు గుర్తు చేస్తుంది.* ఏ వ్యక్తియైన దేశమైన సరే దేవుని కంటే గొప్పేమీ కాదు. ప్రవక్త యిలా అన్నాడు, "దుష్టుల దుడ్డుకఱ్ఱను మానని హత్యచేత జనములను క్రూరముగా కొట్టిన ఏలికల రాజదండమును యెహోవా విరుగగొట్టియున్నాడు. వారు ఆగ్రహపడి మానని బలాత్కారముచేత జనములను లోపరచిరి" (5, 6 వచనాలు). అనేక ప్రజలను మరియు రాజ్యాలన్నిటిని తీర్పులోనికి

తీసుకొని రావడము దేవుని వాక్యానికి ఉన్న సజ్జనత్వం.

కొంత మంది ప్రజలు, దేశాలు ఈ విలువైన జీవిత పాఠాలను నేర్చుకొనలేక పోతున్నాయి. వారు చూస్తారే గాని చూడరు, వారు వింటారే గాని వినకయున్నారు. వారికి జ్ఞానము కావాలను కుంటారే గాని, దేవుడిచ్చే విద్యను వారు స్వీకరించరు. బబులోను సంగతి కూడ యింతే ఉంది. ఎప్పుడు వారు నేర్చుకుంటునే ఉంటారు కాని నిజమైన జ్ఞానానికి వారు చేరుకోరు ఆ దేశానికి అన్ని ఉన్నాయి కాని, అసలు కావల్సింది లేదు. ప్రజలుకు బంగారముంది గాని దైవ భయము లేదు, వారికి శక్తి, పేరు ప్రతిష్ఠలు ఉన్నవి గాని దేవునియెడల విధేయత లేదు.

ఎవరైన దేవుని వైపు మళ్ళియున్నట్లయితే, వారికి ఎవరో ఒకరు బోధించి యుంటారు. బహుశ మనకు ఉపాధ్యాయుడు మరియు మార్గదర్శి బబులోను అయియుంటుంది. నీతి నియమాల గురించి మనము బబులోను దగ్గర నేర్చుకుందము. మనము దేవుని ముందు ఎంతో విధేయతతో తగ్గించుకొని ఆయనకు సాష్టాంగ నమస్కారము చేయుదుము గాక.

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

### ❖❖❖ వేకువ చుక్కా ❖❖❖
### (14:12-14)

యెషయా 14:12 ద్వారా ఎంతో ఆసక్తికరమైన విషయాలు నేర్చుకొంటున్నాము ఈ వచనములోని మొదటి భాగము "తేజోనక్షత్రమా, వేకువచుక్కా, నీవెట్లు ఆకాశమునుండి పడితివి? జనములను పడగొట్టిన నీవు నేలమట్టమువరకు ఎట్లు నరకబడితివి!" (12 వచనం) కింగ్ జేమ్సు వర్శన్‌లో లూసీఫర్ అనే మాటను ఉదయ నక్షత్రానికి బదులుగా వాడింది. చాల మందికి లూసీఫర్ అనగా సైతాను అనియు పడిపోయిన దేవదూత అనియు తెలుసు. గొప్ప దేవదూత పరలోకములో దేవుని సన్నిధిలో ఉన్న ప్రధాన దూతగా చూప బడింది అని చెప్పుటకు కొందరు ఈ యెషయా 14లోని వచనమును చూపుతారు. యిక్కడ సైతాను పడిపోయిన దేవదూతగా అయినప్పటికి ఈ వచనము ఆ విధముగా చెప్పడములేదు. హెబ్రీ పదము ప్రకారము, ఇది "వెలుగు తున్న ఒకనిగా" అర్థమిస్తుంది. అది బబులోను రాజు గురించి మాట్లాడుచున్నది, ఈ విషయము 4 వచనములోని వాక్య సందర్భమునుబట్టి ప్రస్తావించబడినది.

జాన్ మిల్టన్ వ్రాసిన ప్యారడైజ్ లాస్ట్‌లో అపవాది పడద్రోయబడిన దూతగా చెప్పబడ్డాడు. కొందరు యెహెజ్కేల్లో ఒక భాగాన్ని దీనికి సూచిస్తారు. దేవుడు ఈ క్రింది సందేశాన్ని అందించడానికి ప్రవక్తకు సెలవిచ్చాడు,

> పూర్ణజ్ఞానమును సంపూర్ణ సౌందర్యమునుగల కట్టడమునకు మాదిరివి
> దేవుని తోటయగు ఏదెనులో నీవుంటివి (యెహెజ్కేలు 28:12బి, 13ఎ).

ఈ దేవుని సందేశమును తూరు రాజుకు సంబంధించినదని యెహెజ్కేలుకు దేవుడు సెలవిచ్చాడు (28:12). యిక్కడ వాక్య భాగము ఆదికాండములోని 3వ అధ్యాయములో

ఉన్న ఏదెను వనములోని వ్యక్తిని గురించి ప్రస్తావించబడినది కాదు. యిది ఒక మంచి స్థానములో అతడు ఉన్నట్లుగా చెప్పబడింది, తూరు దేశ రాజుకు యివ్వబడిన దేవుని వాక్కు 28:14-17లో కొనసాగింది:

> అభిషేకము నొందిన కెరూబువై యొక ఆశ్రయముగా నీవుంటివి; అందుకే నేను నిన్ను నియమించితిని. దేవునికి ప్రతిష్ఠింపబడిన పర్వతముమీద నీవుంటివి, కాలుచున్న రాళ్ళమధ్యను నీవు సంచరించుచుంటివి. నీవు నియమింపబడిన దినము మొదలుకొని పాపము నీయందు కనబడువరకు ప్రవర్తనవిషయములో నీవు యథార్థవంతుడవుగా ఉంటివి. అయితే నీకు కలిగిన విస్తారమైన వర్తకముచేత లోలోపల నీవు అన్యాయము పెంచుకొని పాపము చేయుచు వచ్చితివి గనుక దేవుని పర్వతముమీద నీవుండ కుండ నేను నిన్ను అపవిత్రపరచితిని ఆశ్రయముగా ఉన్న కెరూబూ, కాలుచున్న రాళ్లమధ్యను నీవికను సంచరింపవు, నిన్ను నాశనము చేసితిని. నీ సౌందర్యము చూచుకొని నీవు గర్వించినవాడవై, నీ తేజస్సు చూచుకొని నీ జ్ఞానమును చెరుపుకొంటివి, కావున నేను నిన్ను నేలను పడవేసెదను, రాజులు చూచుచుండగా నిన్ను హేళనకప్పగించెదను.

17వ వచనములో ఉన్న దాన్ని బట్టి చూచినట్టయితే సైతాను యొక్క గర్వము అతని పతనానికి కారణమైందని నమ్ముతారు: "నీ హృదయము గర్వముతో నింపబడినది ..." యిది ఒక సైతానుకు సంబందించినది అని అంటారు గాని అది వాస్తవము కాదు అని నేనంటాను 28:12 వచనములో ఉన్న దంతయు తూరు రాజు గురించి చెప్పబడింది.

మరొక వచనము అనగా సైతాను యొక్క పతనము గురించి చెప్పబడింది 1 తిమోతి 3:6లో ఉన్నది: "అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షావిధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరినవాడై యుండకూడదు." సందర్భములో, పౌలు పెద్దలకు కావలసిన నియమ నిబంధనల గురించి చెపుతున్నాడు. కాని కొందరైతే, పౌలు సైతాను గురించి వాడి మోసాన్ని గురించి, గర్వము పైకెగసి ఒక క్షణములో క్రిందికి పడిపోవడము గురించి చెప్పుతున్నాడు అని మాత్రమే నమ్ముతారు.

సైతాను గురించి మరొక ప్రస్తావన ప్రకటన గ్రంథము 12 అధ్యాయములో కనబడుతుంది:

> అంతట పరలోకమందు యుద్ధము జరిగెను. మిఖాయేలును అథని దూతలును ఆ ఘట సర్పముతో యుద్ధము చేయవలెనని యుండగా ఆ ఘటసర్పమును దాని దూతలును యుద్ధము చేసిరి గాని గెలువ లేకపోయిరి గనుక పరలోకమందు వారికిక స్థలము లేకపోయెను. కాగా సర్వలోకమును మోస పుచ్చుచు, అపవాదియనియు సాతాననియు పేరుగల ఆది సర్పమైన ఆ మహా ఘటసర్పము పడద్రోయబడెను. అది భూమిమీద పడద్రోయబడెను; దాని దూతలు దానితో కూడ పడ ద్రోయబడిరి (7-9 వచనాలు).

కొందరు ఈ సందర్భాలు, సంఘటనలు ఈ భూమిమీద ఆదిలోనే సంభవించాయని ఆ సమయములో పడిపోయిన దేవదూతగా సైతాను ఉన్నాడని చెప్పబడింది. ఏది ఎలావున్నా ఈ ప్రకటన గ్రంథము చిహ్నాలతో కూడుకొనియున్నది. ఆ కాలానికి యిది యోహాను వ్రాసిన విషయాలకు సరిగా సరిపోతుంది, సైతాను యొక్క శక్తి అంతరించిపోతుందని దేవుని ప్రజలు హింసింపబడిన తరువాత తిరిగి విజయాన్ని పొందుతారని వ్రాయబడినది. ఇది క్రీ.శ. 90వ సంవత్సరములో వాస్తవముగా జరిగిన విషయము.

ఇవి సైతాను గురించిన కథ చెప్పడానికి వాడబడిన వచనములు. సైతానుడు దేవుడంత ఎత్తుగా హెచ్చించుకొని గర్వపడడము గురించి యెషయా గ్రంథము 14:13, 14లో ఉన్నది. దేవుళ్ళు ఉత్తరాన జీవిస్తున్నారన్న నమ్మకము ప్రజల్లో ఉంది. బబులోను రాజు కూడ ఉత్తర భాగానికి వెళ్ళినట్టయితే తాను కూడ దేవుడనౌతానని భావించాడు. ఈ వాక్యభాగము సాతానుకు సంబందించినదైనప్పటికి యెషయా మాత్రము కేవలము బబులోను రాజు గురించి ప్రస్తావిస్తున్నాడు.